సాక్షి అనకాపల్లి

ఆదివారం । 3 । మార్చి । 2024



ఘనంగా ఉరుసు

బయ్యవరం వద్ద ప్రసిద్ధి చెందిన హజరత్ అన్సర్ మద్‌ని ఔలియా దర్గా ఉరుసు షరీఫ్ (చందనోత్సవం) ఘనంగా జరిగింది. IIలో



జగన్ పాలన దేశానికే ఆదర్శం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. IIలో



మాజీ సైనికులకు ఎస్పీ అభినందన

ఎన్నికల విధుల్లో భాగస్వాములయ్యేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మాజీ సైనిక ఉద్యోగులను ఎస్పీ అభినందించారు. IIలో

న్యూస్‌రీల్

7న జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

మహారాణిపేట(విశాఖ) : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ ఎం.పోలినాయుడు తెలిపారు. ఉదయం 10 గంటలకు 2, 5వ స్థాయీ సంఘాల సమావేశాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు 4, 3వ స్థాయీ సంఘాలు, మధ్యాహ్నం 12 గంటలకు 1, 6, 7వ స్థాయీ సంఘాల సమావేశాలు జరుగుతాయని వివరించారు. జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

కేంద్ర పోలీసు బలగాల కవాతు



అనకాపల్లి టౌన్‌లో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర పోలీసు బలగాలు

సాక్షి,అనకాపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రం అనకాపల్లిలో శనివారం కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర పోలీసు బలగాలు, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ సనత్ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ అమిత్ కుమార్ బృందాలు సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు పెరుగు బజారు, రింగ్ రోడ్డు, షణ్ముఖ స్వీట్స్ స్టాల్, పార్క్ సెంటర్, సంతోషిమాత ఆలయం, దిబ్బవీధి జంక్షన్, చిన్న హై స్కూల్, కూరగాయల మార్కెట్, ఎన్టీఆర్ ఆస్పత్రి మీదుగా ఎన్టీఆర్ స్టేడియం వరకు కవాతు చేశాయి. ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రత కల్పించేవిధంగా కవాతు నిర్వహించారు. ఈ కవాతులో అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ శంకరరావు, ఎస్ఐ మహమ్మద్ అలీ షరీఫ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నరసింహమూర్తి, ఆర్ఎస్ఐ భవాని ప్రసాద్, జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

అనకాపల్లి: జిల్లాలోఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. 38 కేంద్రాల్లో 12,278 మందికి గాను 11,979 మంది పరీక్షలు రాసినట్టు ఇంటర్మీడియెట్ జిల్లా విద్యాధికారి కె.సుజాత చెప్పారు. జనరల్ విద్యార్థులు 10,005 మందికి గాను 9,784 మంది హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 2,271 మందికి గాను 2,195 మంది హాజరైనట్టు తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో 29 కేంద్రాలు, పట్టణ పరిధిలో 9 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు.

పారిశ్రామిక పరుగులు



ఎంఎస్ఎంఈ పార్కులో నిర్మించిన రహదారులు



ఏపీఐఐసీ పరిపాలన భవనం

- కోడూరులో రికార్డు స్థాయిలో ఏడాదిన్నరలోనే అందుబాటులోకి లేఅవుట్లు
- మొత్తం 129 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధి
- తొలిదశలో 59.47 ఎకరాల్లో పనులు
- రూ.40.57 కోట్లతో పార్కులో రహదారులు, మౌలిక వసతుల కల్పన
- లేఅవుట్‌ను ప్రారంభించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి

యువతకు ఉపాధి..



పారిశ్రామిక రంగంలో రాష్ట్రంలోనే అనకాపల్లిని మొదటి **స్థానంలో నిలవడమే లక్ష్యంగా పనులు** జరుగుతున్నాయి. **పారిశ్రామిక రంగంలో** నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడానికి ఎంఎస్ఎంఈ పార్కు ఎంతో దోహదపడుతుంది. ఇప్పటికే వివిధ పరిశ్రమల్లో జిల్లా యువతకు అనేక రంగాల్లో ఉపాధి కల్పించాం. స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణకేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం.

– రవి పట్టన్ శెట్టి, కలెక్టర్

సాక్షి, అనకాపల్లి: జిల్లాలో పారిశ్రామిక రంగం పరుగులు పెడుతోంది. వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందజేస్తోంది. మౌలిక వసతుల కల్పనతో పాటు ఇతర పనులు శరవేగంగా పూర్తి చేస్తోంది. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత జిల్లాలో రెండు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వీటిలో ఒకటి అనకాపల్లి మండలం కోడూరులో. ఇక్కడ 129 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయనున్నారు. ఈ పార్కు అభివృద్ధిలో భాగంగా తొలి దశలో 59.47 ఎకరాల్లో లేఅవుట్‌ను, పరిపాలన భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఎంఎస్ఎంఈ పార్కులో రూ.40.57 కోట్లతో రహదారులు, మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయ్యాయి. 2022 సంవత్సరం అక్టోబర్ నెలలో భూమి పూజ చేశారు. ఏడాదిన్నర కాలంలోనే లేఅవుట్లను అందు బాటులోకి తీసుకువచ్చారు. ఇందులో భాగంగానే శనివారం ఎంఎస్ఎంఈ అడ్మినిస్ట్రేషన్ భవనం, ఎంఎస్ఎంఈ పార్కులో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి ప్రారంభించారు.

కోమళ్లపూడిలో మరో పార్కు..

చోడవరం నియోజకవర్గంలో బుచ్చెయ్యపేట మండలం కోమళ్లపూడిలో మరో ఎస్ఈజెడ్‌కు 200 ఎకరాలు కేటాయించారు. మరో 300 ఎకరాల సేకరణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తాజాగా నక్కపల్లిలో డ్రగ్ పార్కు ఏర్పాటుకు రాష్ట్ర కేబినేట్ ఆమోదిస్తూ తీర్మానం చేసింది.

నక్కపల్లి క్లస్టర్‌లో బల్క్ డ్రగ్‌పార్కు

విశాఖ– చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగమైన నక్కపల్లి క్లస్టర్‌లో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు కానుంది. ఈ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన 2వేల ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ఏర్పాటయితే ఇక్కడ ప్రత్యక్షంగా , పరోక్షంగా సుమారు 10 వేలమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. జిల్లాలో ఏర్పాటు చేస్తునున్న పరిశ్రమలన్నీ పూర్తియితే రానున్న రెండేళ్లలో 2.5 లక్షలకు పైగా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

ఎంఎస్ఎంఈల ద్వారా ప్రోత్సాహకాలు..

జిల్లాలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను(ఎంఎస్ఎంఈ)లను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే జిల్లాలో 155 భారీ, 11,343 భారీ, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల ద్వారా 70 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. గత సర్కారు ఎగ్గొట్టిన రూ. 962.05 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలను చెల్లించడమే కాకుండా, రాయితీలను ఎప్పటికప్పుడు అందిస్తోంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకూ జిల్లాలో 155 భారీ పరిశ్రమలు,11,343 ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేశారు. రూ.4,483.71 కోట్ల పెట్టుబడి పెట్టారు. వీటి ద్వారా 85,785 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వీటిలో రూ.1,715.16 కోట్ల రాయితీలను,రూ.1,144 కోట్ల విలువైన విద్యుత్ రాయితీ ప్రోత్సాహకాలను చెల్లించింది.

కోడూరులో ఎంఎస్ఎంఈ పార్కు లేఅవుట్ ప్రారంభం



కోడూరులో ఎంఎస్ఎంఈ పార్కు లేఅవుట్‌ను ప్రారంభిస్తున్న పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

సాక్షి, అనకాపల్లి: కోడూరులో ఎంఎస్ఎంఈ పార్కు అవుట్, ఏపీఐఐసీ అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని శనివారం మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ప్రారంభించారు. 2022 అక్టోబర్ 30న ఎంఎస్ఎంఈ పార్కుకు భూమి పూజ చేశారు. 2023 మార్చిలో ఈ లేఔట్ నిర్మాణ పనులను ప్రారంభించారు. సరిగ్గా సంవత్సర కాలంలోనే ప్లాట్లను అభివృద్ధి చేయడమే కాకుండా రూ.40.57 కోట్లతో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించారు. మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ..ఇప్పుడు ఈ లేఔట్‌లో ఎంఎస్ఎంఈ పార్క్ చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి రానుందన్నారు. చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేయూతను అందిస్తోందని, అనకాపల్లి నియోజకవర్గ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయని తెలిపారు. గత ప్రభుత్వాలు ఇటువంటి ఆలోచనలు చేయలేదని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు ఒక్కొక్కటిగా సత్ఫలితాలిస్తూ..పరిశ్రమలు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. ఎంఎస్ఎంఈ పార్కుతో పాటు ఏపీఐఐసీ పరిపాలన భవనాన్ని కూడా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ, జిల్లా పరిశ్రమల అధికారులు త్రీనాథ్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

5న విశాఖలో సీఎం జగన్ పర్యటన

- వైజాగ్ భవిష్యత్‌పై వాణిజ్యవేత్తలతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి
- రాడిసన్ బ్లూలో వైజాగ్ విజన్.. ఫ్యూచర్ విశాఖ పేరుతో సదస్సు
- వి-కన్వెన్షన్‌లో యువతతో ముఖాముఖి
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్



వాణిజ్య, పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్, కలెక్టర్ మల్లికార్జున

సాక్షి, విశాఖపట్నం: విశాఖ నగరానికి ఉజ్వల భవితను అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 5న విశాఖలో సీఎం పర్యటించనున్నారు. విజన్ వైజాగ్.. ఫ్యూచర్ విశాఖ పేరుతో 5న వివిధ రంగాల వాణిజ్య, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. సీఎం పర్యటన నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వాణిజ్య, వ్యాపారవేత్తలతో శనివారం కలెక్టర్ మల్లికార్జునతో కలసి ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అమర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిశ్రమలు, ఐటీ, సీఐఐ, వివిధ అసోసియేషన్లు, రియల్ ఎస్టేట్, స్కూళ్లు, కళాశాలలు, లాజిస్టిక్స్, ఆస్పత్రులు, పర్యాటకం తదితర రంగాల ప్రముఖులతో సమావేశమవుతారని మంత్రి వివరించారు.

విజన్ వైజాగ్.. పేరిట భవిష్యత్‌లో విశాఖ ఎలా ఉండబోతుంది.. రానున్న కాలంలో చేపట్టే కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరిస్తూ.. వాణిజ్య వేత్తలతో చర్చిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 2 వేల మంది వివిధ రంగాలకు చెందిన వాణిజ్య, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్న నేపథ్యంలో సమన్వయ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.జిల్లా అధికారులు, పరిశ్రమలు, ఐటీ, సీఐఐ, వివిధ అసోసియేషన్లు, రియల్ ఎస్టేట్స్, స్కూళ్లు, కాలేజీలు, ఆస్పత్రులు, లాజిస్టిక్స్, టూరిజం తదితర రంగాల వాణిజ్య, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

సీఎం వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున శనివారం పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఇతర అధికారులతో కలిసి రాడిసన్ బ్లూ హోటల్, వి-కన్వెన్షన్ హాళ్లను పరిశీలించారు. విజన్ వైజాగ్ పేరుతో రాడిసన్ బ్లూ హోటల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు హాజరుకానున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం పీఎంపాలెంలోని వి-కన్వెన్షన్ హాలుకు చేరుకుని అక్కడ ఏర్పాట్లను గమనించారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఉపాధి, సీడాప్ ఆధ్వర్యంలో ఉపాధి పొందిన యువతతో ఇక్కడ సీఎం జగన్ సమావేశమవుతారు. తర్వాత రుషికొండ హరిత రిసార్ట్స్ సమీపంలోని హెలిప్యాడ్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి రాడిసన్ బ్లూ హోటల్, వి- కన్వెన్షన్ హాలుకు ముఖ్యమంత్రి చేరుకునే రూట్ మ్యాప్ గురించి చర్చించారు.

అభాగ్యులకు చేయూత

ఇద్దరు ఆడపిల్లలకు సొంత సొమ్మును పింఛన్‌గా అందజేస్తున్న డిప్యూటీ సీఎం



కె.కోటపాడులో నూకరత్నం, ఈశ్వరమ్మలకు రూ.3 వేలు అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి



చౌడువాడలో వరహాలమ్మకు నగదు అందజేస్తున్న గ్రామ పెద్దలు

కె.కోటపాడు: అభాగ్యుల కష్టాలను స్వయంగా తెలుసుకుంటున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. కె.కోటపాడుకు చెందిన పండూరి నూకరత్నం, ఈశ్వరమ్మల తండ్రి నూకరాజు ఎనిమిదేళ్ల కిందట, తల్లి సూరమ్మ రెండేళ్ల కిందట మరణించారు. గత నెల 17న కె.కోటపాడులో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు తమ పరిస్థితిని వివరించి, పింఛన్‌ను మంజూరు చేయాలని వారు కోరారు. ఆ అక్కచెల్లెల పరిస్థితిని విన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చలించిపోయారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పింఛన్ మంజూరు చేసే అవకాశం లేకపోవడంతో తన సొంత సొమ్ము రూ.3వేలను వారికి ప్రతి నెలా వలంటీర్ ద్వారా పెన్షన్ రూపంలో అందించనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు శనివారం రూ.3 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ మంజూరుకు ప్రయత్నిస్తానని, అది వచ్చేంత వరకూ ప్రతి నెలా రూ.3 వేలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, తహసీల్దార్ జె.ఈశ్వరమ్మ, ఎంపీడీవో అప్పలరాజు, డిప్యూటీ తహసీల్దార్ రమేష్ పాల్గొన్నారు.

ఏడాదిగా వరహాలమ్మకు...

అలాగే ఏడాదిగా చౌడువాడ గ్రామానికి చెందిన చిన్ని వరహాలమ్మకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు రూ.3వేల నగదు అందిస్తున్నారు. వరహాలమ్మ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో గత ఏడాది ఫిబ్రవరి నుంచి తన సొంత సొమ్మును పింఛన్‌గా అందజేస్తున్నారు. ఈనెల సొమ్మును చౌడువాడలో గ్రామ పెద్దల ద్వారా శనివారం అందజేశారు. దీంతో డిప్యూటీ సీఎం ఔదార్యాన్ని గ్రామస్తులు కొనియాడుతున్నారు.

300 మందికి టిడ్కో గృహాల పంపిణీ



లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేస్తున్న చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్లు

నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం , బయపురెడ్డిపాలెం ప్రాంతాల్లో నిర్మించిన టిడ్కో గృహాలను శనివారం 300 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పండగ వాతావరణలో జరిగింది. మున్సిపాల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి లబ్ధిదారులకు తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన గృహాలకు సీఎం జగనన్న ప్రభుత్వంలో కోట్ల రూపాయలు వెచ్చించి తుది మెరుగులు దిద్దడంతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. 16, 17, 18, 19, 20, 21, 22, 23, 24 వార్డులకు చెందిన 300 లబ్ధిదారులకు గృహాలను పంపిణీ చేశామన్నారు. బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద, బయపురెడ్డిపాలెం వద్ద 1,824 గృహాలు నిర్మించినట్టు చెప్పారు. వీటిలో 864 గృహాలను అన్ని హంగులతో తీర్చిదిద్దినట్టు తెలిపారు. ముందుగా వీటిని లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. రూపాయికే గృహాలతో పాటు మిగిలిన గృహాలను కొద్ది రోజుల్లో అందజేస్తామన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, కౌన్సిలర్లు బయపురెడ్డి చినబాబు, వీరమాచినేని జగదీశ్వరి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివ, పార్టీ నాయకులు గవిరెడ్డి స్వామినాయుడు, గుడబండి నాగేశ్వరరావు, గవిరెడ్డి శ్రీనివాసరావు, టౌన్ యూత్ అధ్యక్షుడు ధనిమిరెడ్డి ప్రసాద్, నూకాలమ్మ దేవాలయ చైర్మన్ ధనిమిరెడ్డి నాగు, కమిషనర్ రవిబాబు, టౌన్‌ప్లానింగ్ అధికారి వెంకటేశ్వరరావు, మెప్మా కోఆర్డినేటర్లు రమాదేవి, రవి, పార్టీ నాయకులు కర్రి గోవింద్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీఎం జగనన్న పునర్జన్మ నిచ్చారు

- వైద్యఖర్చులకోసం రూ.15 లక్షలు మంజూరు
- వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నర్సింహమూర్తి



చికిత్స అనంతరం కోలుకుని వెంకన్నను దర్శించుకుంటున్న శీరం నర్సింహమూర్తి

నక్కపల్లి: జగనన్న నాకు పునర్జన్మనిచ్చారని, ప్రాణాలతో ఈరోజు ప్రజల మధ్యకు రాగలిగానంటే జగనన్న దయే కారణమని వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి అన్నారు. జనవరి 3వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమై కోమాలోకి వెళ్లిన ఆయన నెలరోజుల చికిత్స అనంతరం కోలుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఉపమాకవేంకటేశ్వర స్వామి ఆలయానికి పార్టీ కార్యకర్తలతో వచ్చి 108 కొబ్బరి కాయలుకొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదం విషయం తెలిసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నా వైద్య ఖర్చులకోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కింద రూ.15లక్షలు మంజూరు చేశారని తెలిపారు. జగనన్నరుణం తీర్చుకోలేనిదన్నారు. ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఎమ్మెల్యే గొల్ల బాబూరావులు నా ఆరోగ్యపరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పూర్తిగా కోలుకునేవరకు అండగా నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాలరామారావు,సర్పంచ్‌లు ఎరిపిల్లి ముసలయ్య, అప్పలరాజు, వియ్యపు శ్రీను, ఎంపీటీసీలు లొడగల చంద్రరావు, బచ్చలరాజు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ సూరాకాసుల గోవిందు, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు శేషారత్నం, పార్టీసీనియర్ నాయకులు గొర్ల బాబూరావు, నూకతాత, నల్లల రామకృష్ణ, ఈశ్వరావు,యలమంచిలి తాతబాబు,కొర్లయ్య పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భరత్‌కుమార్

అనకాపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైన పలువురు యువకులు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీ రామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక నర్సింగరావుపేటకు చెందిన సోమిశెట్టి భార్గవ్‌తోపాటు మరో 30 మంది యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ఉగ్గిన అప్పారావు, నేతలు పలకా సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

110 కిలోల గంజాయి స్వాధీనం IIలో

ఘనంగా ఉరుసు

- హజరత్ అన్సర్ మద్ని ఔలియా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- భారీగా పాల్గొన్న ముస్లింలు

కశింకోట: మండలంలోని బయ్యవరం వద్ద ప్రసిద్ధి హజరత్ అన్సర్ మద్ని ఔలియా దర్గా ఉరుసు షరీఫ్ (చందనోత్సవం) శనివారం ఘనంగా జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాలు, ఒడిశా, టాటా నగర్ తదితర ప్రాంతాల నుంచి అధికంగా ముస్లింలతోపాటు హిందువులు ఉత్సాహంగా ఐక్యంగా పాల్గొని మత సామరస్యాన్ని చాటారు. ఔలియా దర్గా ముందు జెండాకు సంప్రదాయంగా పూజలు నిర్వహించారు. అనంతరం దర్గాలో ఔలియా సమాధికి చాదర్లు కప్పి గులాబీ పువ్వులు, చందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయం ఊరే గింపుగా తీసుకొచ్చిన చందనాన్ని పూసి ఉత్సవా న్ని ప్రారంభించారు. సాయంత్రం పాతియా ఖానీ, ప్రసాద వితరణ చేశారు. దర్గాను విద్యుద్దీపాలతో అలంకరించారు. నిర్వాహకులు ముతవల్లి అబ్దుల్ హకీం, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆయాజ్‌ల పర్యవేక్షణలో ఉరుసు షరీఫ్ జరిగింది. సీఐ ఎం.వినోద్‌బాబు పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.


బయ్యవరంలో హజరత్ అన్సర్ మద్ని ఔలియా సమాధిని దర్శించి ప్రార్థనలు చేస్తున్న భక్తులు

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

రూ.36 కోట్లతో గురుకుల భవనాల నిర్మాణానికి విప్ కరణం ధర్మశ్రీ శంకుస్థాపన

చోడవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం జన్నవరంలో రూ.36 కోట్లతో నిర్మించనున్న మహాత్మా జ్యోతీరావ్‌పూలే గురుకుల పాఠశాల భవన నిర్మాణాలకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఇటీవల 20 ఎకరాల స్థలాన్ని గురుకుల పాఠశాలకు ప్రభుత్వం సమకూర్చింది. వీటి భవనాల నిర్మాణానికి రూ. 36 కోట్లు మంజూరు చేసింది. ఇటీవల టెండరు ప్రక్రియ పూర్తయింది. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు గ్రామ స్వరాజ్య స్థాపనకు ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను నాడు- నేడుతో అభివృద్ధి చేసి విద్యకు సముచిత ప్రాధాన్యమిచ్చారన్నారు. దీంతో దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోసిన సన్యాసిరావు, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ మూడెడ్ల మహాలక్ష్మి శంకరరావు, సర్పంచ్ పోతల జానకీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన కార్యక్రమంలో మహిళలతో కోలాటం ఆడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

మాజీ సైనిక ఉద్యోగులకు ఎస్పీ అభినందన

అనకాపల్లి: సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగస్వాములయ్యేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 19 మంది మాజీ సైనిక ఉద్యోగులను ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తన కార్యాలయంలో శనివారం అభినందించారు. వీరిని స్ఫూర్తిగా మరింత మంది మాజీ సైనికులు, ఇతర కేంద్ర పోలీసు దళాల్లో పనిచేసి పదవీ విరమణ చెందిన వారు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఎన్నికల విధులు నిర్వర్తించే మాజీ సైనికులకు, కేంద్ర పోలీసు దళాల్లో పనిచేసిన వారికి రవాణా, భోజన సదుపాయంతోపాటు గౌరవ వేతనం అందించనున్నట్టు చెప్పారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారు 8500361036, 94407 96086 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ అప్పారావు, ఇన్‌స్పెక్టర్ పైడపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కలప పొట్టు మాటున 110 కేజీల గంజాయి తరలింపు

- రావికమతంలో 8 మంది నిందితులతోపాటు పట్టివేత
- 10 సెల్‌ఫోన్లు, రూ.1.03 లక్షల స్వాధీనం

రావికమతం: గంజాయి అక్రమార్కులు సరికొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. తాజాగా కలప పొట్టు మాటున 110 కేజీల గంజాయి తరలిస్తుండగా రావికమతం పోలీసులు వలపన్ని శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. ఈ కేసులో 8 మంది నిందితులను అరెస్టు చేశారు. కొత్తకోట సీఐ అప్పలనాయుడు శనివారం వెల్లడించిన వివరాల ప్రకారం.. మాడుగుల మండలం ఇరువాడ గ్రామం నుంచి పొట్టు బస్తాల మాటున ప్యాకింగ్ చేసిన 26 మూటలతో గంజాయిని రావికమతం తరలిస్తున్నట్టు ముందస్తు సమాచారం అందడంతో సిబ్బందితో నిఘా ఉంచారు. అక్కడి నుంచి వచ్చిన గంజాయి మూటలు రావికమతం గ్రామానికి చెందిన గెంజి సత్తిబాబు తన ఇంట్లో మిఠాయిల తయారీకి పొయ్యిలో వాడే పొట్టులో నిల్వ చేసి ఎగుమతికి సిద్ధం చేస్తుండగా, నేరుగా పట్టుకున్నారు. వీటి విలువ రూ.5 లక్షలకుపైగా ఉంటుందని అంచనా వేశారు. రావికమతానికి చెందిన సత్తిబాబుతోపాటు శంకర్, ఇరువాడకు చెందిన జుత్తా రాము, నగరం గ్రామానికి చెందిన వాడాడ ఏసుకుమార్, నాగరాజు, కోన అప్పలరాజు, తమిళనాడుకు చెందిన గణేష్, రూపేష్‌లను అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1,03,000తోపాటు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ధనంజయనాయుడు తెలిపారు.


పట్టుబడ్డ గంజాయితో సీఐ, ఎస్ఐ

కొణతాలకు వ్యతిరేకంగా పీలా వర్గం నిరసన

108 కొబ్బరికాయలు కొట్టి తెలుగు తమ్ముళ్ల నినాదాలు

అనకాపల్లి: అనకాపల్లి నియోజకవర్గంలో కొణతాల రామకృష్ణకు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్నాయి. టీడీపీ, జనసేన పార్టీ పొత్తులో భాగంగా అనకాపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆయనకు కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం స్థానిక గవరపాలెం సంతోషిమాత ఆలయం వద్ద టీడీపీ నేత మళ్ల సురేంద్ర ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు 108 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబు డౌన్ డౌన్.. జై పీలా.. జైజై పీలా.. అంటూ నినాదాలు చేశారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో కొణతాల మంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. దాంతో అనకాపల్లితోపాటు కశింకోట మండలంలోనూ ఆగ్రహ జ్వాలలు మిన్నంటాయి. వాస్తవంగా పీలా వర్గీయులు పైకి ప్రశాంతంగా ఉన్నప్పటికీ లోలోపల రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ–జనసేన పార్టీకి వ్యతిరేకంగా పని చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు భోగట్టా.


అమ్మవారి ఆలయం వద్ద పీలా వర్గీయులు

వచ్చే నెల 21న ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశానికి పరీక్ష

అనకాపల్లి: జిల్లాలో ఐదు మోడల్ స్కూళ్ల (ఆదర్శ పాఠశాల)ల్లో 2024–25 విద్యాసంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశం కల్పించేందుకు ఏప్రిల్ 21న జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాలలకు సీబీఎస్ఈ అనుబంధంగా ఉన్నట్టు ఆమె తెలిపారు. విద్యార్థుల నుంచి ఎటువంటి రుసుం వసూలు చేయమని, మరిన్ని వివరాలకు www.cre.ap.gov.in లేదా apmr.ap.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

ప్రభుత్వ భూమిలో కంచె ఏర్పాటుపై వివాదం

- వల్లంపేటలో ఇరువర్గాల ఘర్షణ
- అడ్డుకున్న పోలీసులు

నాతవరం: ప్రభుత్వ భూమిలో ఇనుప కంచె ఏర్పాటు చేయడంతో ఇరువర్గాల మధ్య వివాదం కొట్లాటకు దారి తీసింది. పోలీసులు రంగ ప్రవేశంతో వివాదం సద్దుమణిగింది. ఈ ఘటన మండలంలో వల్లంపేటలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి ఆనుకుని సర్వే నంబరు 180లో నాలుగెకరాల రెండు సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. దీన్ని కొంతమంది ఆక్రమించుకుని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇక్కడ తారురోడ్డుకు ఆనుకుని 32 సెంట్ల విస్తీర్ణంలో గ్రామానికి చెందిన గణపతి 50 ఏళ్లుగా ఉంటున్నాడు. అతను ఈ భూమిలో రెండు రోజుల క్రితం ఇనుప కంచె ఏర్పాటు చేసుకున్నాడు. గతంలో ఇదే సర్వే నంబరుకు సంబంధించి ప్రభుత్వ భూమిని రైతు భరోసా కేంద్రానికి, అమూల్ డెయిరీ కేంద్రం భవన నిర్మాణానికి కేటాయిస్తూ సర్పంచ్ ఇట్టంశెట్టి శ్యామల పంచాయతీ తీర్మానం కాపీని అధికారులకు ఇచ్చారు. మిగిలిన స్థలం పేదల ఇళ్ల స్థలాలకు ఇవ్వాలని గతేడాది డిసెంబరులో కలెక్టరుకు స్పందనలో వినతిపత్రం ఇచ్చారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ తన వర్గంతో వెళ్లి కంచె తొలగించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సర్పంచ్ ఇట్టంశెట్టి శ్యామల భర్త శ్రీనివాసరావుకు కొంతమంది, మాజీ సర్పంచ్ సుర్ల యోగీశ్వరుడుకు మరికొంతమంది మద్దతుగా నిలిచారు. ఇరువర్గాల కొట్లాటకు దిగడంతో ఎస్ఐ రామారావు తన సిబ్బందితో అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. వివాదం తారాస్థాయికి చేరుకోవడంతో తహసీల్దార్ ఎస్.రమేష్‌కుమార్ తన సిబ్బంది వచ్చి విచారణ చేశారు. ఇరువర్గాల వారు ఆధారాలతో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయానికి రావాలని తహసీల్దార్ చెప్పి వెళ్లిపోయారు. నాతవరం, నర్సీపట్నం రూరల్ ఎస్ఐలు రామారావు, భూషణరావు, సర్వేయరు బాలరెడ్డి, ఆర్ఐ హరి, వీఆర్వో బాబ్జి పాల్గొన్నారు.


ఇరువురితో మాట్లాడుతున్న తహసీల్దార్ రమేష్‌కుమార్

క్లుప్తంగా

గురుకుల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ



గురుకుల పాఠశాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ మురళీ కృష్ణ

సబ్బవరం: మండలంలోని సబ్బవరంలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షలు రెండో రోజు శనివారం ప్రశాంతంగా జరిగాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహిసున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని అనకాపల్లి ఎస్పీ మురళీకృష్ణ సందర్శించారు. కేంద్రంలో ఏర్పాట్లను,పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. కళాశాలలో నిర్వహించిన రెండో రోజు తెలుగు,సాంస్కృతం పరీక్షలకు 245 మంది హాజరు కావాల్సి ఉండగా 9 మంది గైర్హాజరు అయ్యారి సూరింటెండెంట్ సత్యారావు తెలిపారు.

ఆయుష్ కేంద్రానికి విస్తృత ప్రచారం



ఆరోగ్యకేంద్రంలో వేచి ఉన్న రోగులు

అనకాపల్లి : స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయ ఆవరణలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో శనివారం రోగుల సంఖ్య పెరిగినట్టు వైద్యాధికారిణి కె.లావణ్య చెప్పారు. ఆయుర్వేదంపై విస్తృత ప్రచారం నిర్వహించడంతో ఆయుర్వేద మందులపై ఆసక్తి పెంచుకొని కేంద్రానికి వస్తున్నారన్నారు. సుమారు 110 రకాల ఆయుర్వేదమందులు అందుబాటులో ఉన్నాయని ఆమె చెప్పారు.

వలంటీర్ సేవాభావం

అనకాపల్లి : స్థానిక పూడిమడక రహదారి సత్యదేవ్ ఆసుపత్రిలో ఐసీయులో చికిత్సపొందుతున్న మండలంలో బట్లపూడి గ్రామానికి చెందిన పందూరి పార్వతమ్మకు వలంటీర్ ముమ్మిన వెంకట సత్య ప్రభుత్వ వృద్ధాప్య పింఛన్‌ను శనివారం అందజేసింది. నాలుగు రోజులుగా పార్వతమ్మ ఆసుపత్రిలో చేరినట్లు వలంటీర్ చెప్పారు. ఆసుపత్రికి వచ్చి ప్రభుత్వ ఫించన్ అందించినందుకు పార్వతమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 5,929 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	3,955	4,400
మొదటి రకం	3,670	4,250
రెండో రకం	3,480	3,800
మూడోరకం	3,260	3,570

అనకాపల్లి సినిమాలు

ఈగల్	:	రాజా
ఆపరేషన్‌వాలంటైన్	:	సత్యనారాయణస్క్రీన్-1
భ్రమయుగం	:	సత్యనారాయణస్క్రీన్-2
సిద్దార్థరోయ్	:	షిర్డిసాయి
ఊరు పేరు భైరవకోన	:	పర్తిసాయి
నాగదీపం	:	వెంకటేశ్వర
ఇంటి నెం.13	:	శ్రీసత్య
ఛారీ 111	:	రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 44 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-10 యూనిట్లు, బీ పాజిటివ్-26 యూనిట్లు, ఓ పాజిటివ్-6 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంకు టెక్నీషన్ యు.లోకేష్ (9703619706) నంబరును సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 447 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 393 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(08924223595)ని సంప్రదించవచ్చు.



- ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్
- నియోజకవర్గంలో 33,910 మంది పింఛనుదారులు
- రూ. 9.99 కోట్ల పంపిణీ
- జగనన్న పాలనలో అవ్వాతాతల ముఖాల్లో వెలుగులు

తలుపు తట్టిన సంక్షేమం

తుమ్మపాల: అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే సీఎం.జగన్ ఆకాంక్ష. వృద్ధాప్యంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించాలని, సమాజంలో గౌరవంగా జీవించాలని ప్రతినెలా ఒకటో తేదీన పొద్దు పొడవక ముందే అవ్వా తాతలకు పింఛన్లు అందించి వారికి ఆత్మస్థైర్యం నింపుతుంది జగన్ ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైన్యం (వలంటీర్లు) అవ్వాతాతల తలుపు తట్టి మరీ పింఛన్ అందజేస్తున్నారు.

అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉన్నా, ఏదైనా కారణంతో ఇతర ప్రాంతాల్లో ఉండి రాలేని స్థితిలో ఉన్నా, వలంటీర్లు వారున్న చోటికే వెళ్లి మరీ పింఛన్లు ఇస్తున్నారు. రాష్ట్రంలో పింఛన్ల పంపిణీలో వలంటీర్లు అందిస్తున్న సేవలకు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



ఇంటివద్దనే వృద్ధురాలికి పింఛను అందిస్తున్న వాలంటీర్

అనకాపల్లికి రూ.561 కోట్లు అందజేత

అనకాపల్లి నియోజకవర్గంలో మొత్తం 33,910 మంది పింఛనుదారులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు దాదాపు రూ.561 కోట్లు పింఛను రూపంలో నగదును అందజేసింది.

ప్రతి నెలా రూ.9.99 కోట్లు పంపిణీ జరుగుతుంది. తాజాగా 17,211 మంది అవ్వాతాతలకు పెంచిన నెలకు రూ.3వేలతో మొత్తం రూ.5.16కోట్లు, వితంతువులు 9,926 మందికి రూ.2.97 కోట్లు, వికలాంగులు 4,139 మందికి రూ.1.24కోట్లు, ఒంటరి మహిళలు 810 మందికి రూ.24.30 లక్షలు, మరికొన్ని వర్గాల వారికి ప్రతి నెలా అందిస్తుంది. మార్చి నెల ఒకటో తేదీ నాడే 91.42 శాతం పింఛన్లు వలంటీర్లు అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులకు అందజేశారు.

టీడీపీ హయాంలో నరకం చూసిన అవ్వాతాతలు...

గత టీడీపీ ప్రభుత్వం హయాంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పింఛన్లు తీసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతూ నరకయాతన పడేవారు. ప్రతి నెలా ఒకటో తేదీ తరువాత ఎప్పుడు ఇస్తారో తెలియక ప్రభుత్వ కార్యాలయాల వద్ద వృద్ధులు పడిగాపులు కాచేవారు. బారులు తీరి గంటల కొద్ది క్యూలో నిల్చున్న ఆ రోజులను నేటికి వృద్ధులు మరచిపోలేదు. అనేక మంది సొమ్మసిల్లి పడిపోయిన జ్ఞాపకాలు ఇంకా మెదలాడుతునే ఉన్నాయి.

పింఛను మంజూరులో పారదర్శకత....

గత ప్రభుత్వంలో పింఛను మంజూరు చేయాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. పింఛనుదారులు ఎవరైనా చనిపోతే వారి స్థానంలో కొత్తవారి పేరును చేర్చి ఏడాదికోసారి మంజూరు చేసేవారు. పింఛను మంజూరు కోసం జన్మభూమి కమిటీ సభ్యులకు లంచాలు చెల్లించాల్సి వచ్చేది. కానీ జగనన్న ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు పింఛను కోసం ఎక్కడికీ వెళ్ళాల్సిన అవసరం లేదు. అర్హత ఉంటే చాలు నేరుగా ఇంటికే వలంటీర్ వచ్చి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. పింఛను మంజూరు అయిన వెంటనే వలంటీర్ ఇంటికి వచ్చి పింఛను సొమ్ము అందిస్తున్నారు. పింఛను మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. ఎటువంటి అవినీతి, లంచాలకు అవకాశం లేదు.

మండలాల వారీగా వివరాలు

మండలం	పింఛనుదారులు	నగదు (రూ)
అనకాపల్లి	13,148	3,85,88,000
కశింకోట	10,601	3,10,12,500
అనకాపల్లి టౌన్	10,161	3,03,20,000
మొత్తం	33,910	9,99,20,500

నా జీవనాధారం పింఛనే



నా పేరు బీమవరపు లక్ష్మి, రేబాక గ్రామంలో ఉంటున్నాను. పదేళ్ల క్రితం నా భర్త అనారోగ్యంతో మరణించారు. పేదరికంతో నా కుమారుడు పట్టణానికి వలస వెళ్ళిపోయాడు. నేను చిన్నచిన్న పనులు చేసుకుంటు గ్రామంలోనే జీవనం సాగిస్తున్నాను. వయస్సు మీదపడి రోజురోజుకు ఆరోగ్యం క్షీణిస్తుంది. గత ప్రభుత్వంలో పింఛను రూ1వెయ్యి ఏ మాత్రం సరిపోయేది కాదు. కానీ వైసీపీ ప్రభుత్వంలో మొదట రూ.2వేలు క్రమంగా ఇప్పుడు రూ.3వేలు పింఛను ఇస్తున్నారు. నెలవారి సరిపడా అన్ని అవసరాలు తీర్చుకుంటున్నాను.

-భీమవరపు లక్ష్మి,

నా పెద్దకొడుకు జగనే



నా పేరు మంతిన సీతామహాలక్ష్మి, 80 ఏళ్ల వయస్సుతో అక్కిరెడ్డిపాలెం తారకరామకాలనీలో అద్దె ఇంటిలో జీవిస్తున్నాను. నా వంట నేనే వండుకుంటాను. నాకు నెల నెలా రూ.3వేలు పింఛను నా పెద్ద కొడుకు జగన్ పంపిస్తున్నారు. ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్ వచ్చి నగదు అందిస్తున్నారు. ఆ నగదులో రూ. వెయ్యితో మందులు తీసుకుంటున్నాను. బియ్యం, సరుకులు, కూరగాయలకు మరో రూ. వెయ్యి పోగా, మిగిలిన వెయ్యితో కరెంటు బిల్లు, ఇంటి అద్దె కట్టుకుని ఇంకా మిగిలినదాంతో మూడు నెలలకోసారి గ్యాస్ తెచ్చుకుంటున్నాను. అందుకే నాకు పెద్ద కొడుకు జగనే. నాలాంటి వాళ్ల అందరి ఆశీస్సులతో జగన్ మళ్ళీ సీఎం అవుతారు.

-మంతిన సీతామహలక్ష్మి

నేడు పల్స్ పోలియో

కశింకోట : తాళ్లపాలెం,కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆదివారం పోలియో నిర్మూలనకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం జరగనుందని ఆయా కేంద్రాల వైద్యాధికారులు యు. రమేష్, ఎస్. తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల్లో ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకు వచ్చి పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సూరిబాబు

అనకాపల్లి : బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ గొర్లి సూరిబాబు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన బేటీ బఛావో బేటి బడావో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టం, లింగనిర్ధారణ వంటి అంశాలపై వివరించారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిరోధక కమిటీ ఏర్పాటు చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ అనంతలక్ష్మి అన్నారు. సీడీపీవో పి.ప్రభావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో-1 చిట్టిబాబు, జెడ్పీ ఒమ్మి అయ్యప్పనాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, సచివాలయాల మహిళా సంరక్ష కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరుని కల్యాణోత్సవం



నరసింగబిల్లిలో స్వామి వారి కల్యాణోత్సవం



స్వామివారిని దర్శించుకుంటున్న విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు

కశింకోట : నరసింగబిల్లిలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి ఆలయ 12వ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం ఆలయంలో వేద మంత్రోశ్చరణల నడుమ గ్రామ పురోహితుడు గోరుగంతుల భాస్కరరావు, ఆలయ అర్చకుడు వెలమూరి రమేష్‌బాబు ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. విశాఖకు చెందిన తలుపుల వెంకటరెడ్డి, విజయలక్ష్మి, స్థానిక మజ్జి వెంకట శ్రీకర్, శివ తేజస్విని, గొంతిన నారాయణరావు, చిలుకవాణి, మజ్జి భాస్కరరావు, లహరి దంపతులు కల్యాణాన్ని జరిపారు. ఆలయంలో మూలమూర్తిని ఆభరణాలు, నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, దాడి రత్నాకర్ తదితరులు దర్శించి పూజలు చేశారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్న సమారాధన జరిగింది. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. నిర్వాహకులు మజ్జి ప్రసాదరావు, కోన సురేష్, సర్పంచ్‌లు కోన అరుణ, కొట్టే రాము, ఎంపీటీసీ సభ్యుడు షేక్ దర్గా, పాల సంఘం అధ్యక్షుడు కన్నయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వరరావు, సత్యనారాయణ, కలిగెట్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెలంపేట గౌరమ్మ ఉత్సవం

కశింకోట: కశింకోటలోని వెలంపేట గౌరీ పరమేశ్వరుల (గౌరమ్మ) ఉత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గౌరమ్మను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఊరేగించారు. స్థానిక పొట్టి శ్రీరాములు పార్కు వద్ద ఉన్న ఆలయం నుంచి మ్యూజికల్ ఆర్కెస్ట్రాతో ప్రారంభమైన ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఈ సమయంలో ప్రజలు గౌరమ్మను దర్శించి పూజలు చేశారు. ప్రధాన రహదారిలో ఆకర్షణీయంగా విద్యుద్దీపాలంకరణ చేశారు. ఉత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. డాన్స్ బేబీ డాన్స్, బుర్రకథ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు టెన్త్ విద్యార్థులకు టాలెంట్ పరీక్ష

అనకాపల్లి : తుమ్మపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం శ్రీగౌరీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండలంలో అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ పరీక్ష నిర్వహిస్తున్నట్టు సంఘ అధ్యక్షుడు ఆడారి నారాయణమూర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలో 150 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు, ప్రతి ప్రశ్నాపత్రం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పరీక్షను తమ సంఘం నిర్వహిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అధికసంఖ్యలో పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ, ఎంఎస్ఎంఈ, గురుకుల ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఎంపిక అయ్యే విధంగా వోఎంఆర్ షీట్ మాదిరిగానే పరీక్ష ఉంటుందన్నారు. అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.5000, షీల్డు, ద్వితీయ బహుమతిగా రూ. 3000, షీల్డు, తృతీయ బహుమతిగా రూ.2000 అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు రూ.1000 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. ప్రతి విద్యార్థి పరీక్ష కేంద్రానికి మధ్యాహ్నం 1 గంటకు హాజరుకావాలన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి భక్తుల కానుక



అనకాపల్లి : స్థానిక విజయరామరాజుపేట రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి శనివారం భక్తుల సహాయంలో 8 కేజీల వెండి కవచాలను స్వామివారికి అలంకరించినట్టు విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు వానపల్లి కోటేశ్వరరావు చెప్పారు. వీరబ్రహ్మేంద్రస్వామి 30వ సంవత్సర ఆరాధన మహోత్సవాలు ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకూ నిర్వహించడం జరుగుతుందని, 8న మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలు పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. అదేరోజు సాయంత్రం 6 గంటలకు వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కల్యాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు మన్మధరావు, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, కోశాధికారి రామకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

రెండో రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

అనకాపల్లి : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 9 పరీక్ష కేంద్రాల్లో శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 8 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు పరుగులు తీశారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు కూడా పరీక్ష కేంద్రాలకు హాజరయ్యారు. పిల్లలు పరీక్షలు రాసేవరకు తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాల వద్ద వేచి ఉన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసుబ ందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను తనిఖీలు నిర్వహించి కేంద్రంలో పోలీసులు అనుమతించారు. ఆయా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించారు.

ఒంటికన్ను ముచ్చెలతో అధిక దిగుబడులు

అనకాపల్లి : ఒంటికన్ను ముచ్చెలను విత్తనంగా చెరకులో నాటడం ద్వారా అధిక దిగుబడులు సాధించుకోవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం(ఆర్ఏఆర్ఎస్) ఏడీఆర్ పీవీకె.జగన్నాథరావు అన్నారు. చెరకు ఒంటికన్ను ముచ్చెలు వాడడం, సేంద్రియ సాగు అనే అంశంపై అభ్యుదయ రైతులకు ఆర్ఏఆర్ఎస్‌లో శిక్షణకార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిక్షణ ఏడురోజులు కొనసాగుతుందన్నారు. విశాఖ ఆత్మీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆశాదేవి మాట్లాడుతూ చెరకు పంటలో అధికదిగుబడులు సాధించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ సమన్వయకర్త రమణమూర్తి చెరకు సాగులో సేంద్రియ పద్ధతులు, యాంత్రీకరణ, ఎరువుల యాజమాన్యంపై వివరించారు. జిల్లావ్యాప్తంగా హాజరైన అభ్యుదయ రైతుల్లో 150 మందిని శిక్షణకు ఎంపిక చేశారు.

నేడు తులసీ కల్యాణ మండపం ప్రారంభం



కన్నూరుపాలెంలో నిర్మించిన తులసి కల్యాణ మండపం

కశింకోట: మండలంలోని కన్నూరుపాలెంలో విశాఖ డెయిరీ నిధులతో నిర్మించిన తులసి కల్యాణ మండపం ప్రారంభోత్సవం ఆదివారం ఉదయం 8.30 గంటలకు జరగనుందని ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు తెలిపారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ దీన్ని ప్రారంభిస్తారన్నారు. డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ పాల్గొంటారన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య

అనకాపల్లి: స్థానిక భీమునిగుమ్మంవీధికి చెందిన గొర్లి దివాకర్(32) అనే యువకుడు పురుగు మందు తాగి శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. దివాకర్ విశాఖ డాక్‌యార్డులో ప్రైవేట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొద్దిరోజులుగా మానసిక ఒత్తిడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి పడుకున్న దివాకర్ నోటినుంచి నురగ రావడాన్ని మేనకోడలు చూసి కుటుంబ సభ్యులు తెలిపగా, హుటాహుటిన స్థానిక ఎన్టీఆర్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. తల్లిదండ్రులు మృతిచెందడంతో భీమునిగుమ్మంలో మేనఅత్త ఇంటిలో దివాకర్ ఉంటున్నాడు. దివాకర్ సోదరుడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ మహ్మద్‌ఆలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

ఒత్తిడి లేకుండా ఓటు హక్కు వినియోగించుకోండి



ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలు

కశింకోట : కశింకోటలోని కస్పావీధిలో ఓటు హక్కు వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆరోగ్య సిబ్బంది శనివారం అవగాహన కలిగించారు. ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎవరి వత్తిడులకు భయపడవద్దని, అర్హులైన 18 ఏళ్ల వయస్సు కలిగిన యువతి, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఉప తహసీల్దార్ కె.సురేష్‌నాయుడు, వెలుగు ఏపీఎం ఎస్. శ్రీనివాసరావు, సీసీ సత్యనారాయణ, వీవోఏ వరలక్ష్మి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

చర్చిల్లో సమన్వయకర్త భరత్‌కుమార్ ప్రార్థనలు



సిరసపల్లి చర్చిలో భరత్‌కుమార్ ఆశీర్వదిస్తున్న ఫాదర్

అనకాపల్లి: పట్టణ, మండలంలో పలు చర్చిలను శనివారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ సందర్శించి ప్రార్థనలు చేశారు. ఆయా చర్చి ఫాస్టర్లు ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనను ఆశీర్వదించాలని కోరారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ పాల్గొన్నారు.

బెంగాల్‌లో ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలి

అనకాపల్లి: బెంగాల్లో ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న లైంగిక దాడులను వ్యతిరేకిస్తూ బీజేపీ నేతలు శనివారం పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. తృణముల్ కాంగ్రెస్ నేతలు మహిళలపై అత్యాచారాలకు పాల్పడడం అన్యాయమంటూ స్థానిక నెహ్రూచౌక్ నుంచి ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని అక్కడ ధర్నా చేపట్టారు. అంతకుముందు ఆర్డీవో కార్యాలయంలో ఏవో గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబాబు, పట్టాభి ప్రసాద్, ఓబీసీ మోర్చారాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కన్వీనర్ బొడ్డెడ నాగేశ్వరరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

సరోజినీనాయుడుకు నివాళులు

కశింకోట: సోమవరం గ్రామంలో భారత కోకిల, స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి సరోజిని నాయుడు వర్ధంతి కార్యక్రమాన్ని టీడీపీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానంగా మహిళల హక్కుల కోసం పోరాడారని ప్రస్తుతించారు. కార్యక్రమంలో తెలుగు రైతు అధికార ప్రతినిధి శ్రీనివాసరావు, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి రమణమూర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



ఎంపీ సత్యవతికి వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నేతలు

అనకాపల్లి : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కార దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన బ్బాయ్ అన్నారు. స్థానిక వివేకానంద చారిటబుల్ ట్రస్టు హాలులో ఎంపీ బీవీ సత్యవతిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యలు సీఎం జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సీపీఎస్ రద్దు చేయలేదని, ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలు 20 వేల కోట్ల రూపాయలకు పైగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. త్వరలో ఉద్యోగుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆమె వారికి హామీ ఇచ్చారు. అంతకుముందు యూటీఎఫ్ రూపొందించిన బుక్‌లెట్‌ను ఎంపీ చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి, కోశాధికారి రాజేష్, రాష్ట్ర కౌన్సిలర్ మారిశెట్టి వెంకట అప్పారావు, ఈశ్వర్, యూటీఎఫ్ నేతలు హేమకుమారి, బాబూరావు, స్వామి, ఝాన్సి, శంకరరావు, జిల్లా కార్యదర్శి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంపత్ వినాయక ఆలయ వార్షికోత్సవం

అనకాపల్లి : స్థానిక లక్ష్మీదేవిపేట పాత్రుడుకాలనీలో సంపత్ వినాయక ఆలయం వార్షికోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఆలయ 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అఖండ దీపారాధన, పంచగ్రహ్రాసన లఘు వ్యాసపూర్వక పంచామృత అభిషేకాలతోపాటు లక్ష్మీగణపతి హోమాన్ని అర్చకులు చేపట్టారు. అంతకుముందు సిద్ధి బుద్ధి సమేత స్వామి వార్షిక కల్యాణం నేత్రపర్వంగా సాగింది. మధ్యాహ్నం కమిటీ ఆధ్వర్యంలో భారీగా అన్న సమారాధన జరిపారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తుల కోలాటం ప్రదర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు పీలా బాబు, వాసు, కె.సూరిబాబు, సత్యనారాయణ, నాగార్జున, సిద్ధార్థ, ఇంద్రకుమార్, దాడి శ్రీను పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



కార్లను తనిఖీ చేస్తున్న ఏఎస్ఐలు శంకరరావు, దొర

కశింకోట: మండలంలోని తాళ్లపాలెంలో పోలీసులు ముమ్మరంగా శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. అనకాపల్లి - నర్సీపట్నం వైపు రాకపోకలు సాగించే కార్లు, వ్యాన్లను ఆపి గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణాపై తనిఖీలు జరిపారు. ఏఎస్ఐలు శంకరరావు, దొర తనిఖీలు జరిపారు.